స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా జక్కయ్య

అంబర్‌పేట, ఆగస్టు 17: జూనియర్ కాలేజ్ అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా జక్కయ్య నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం మలక్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. జంట నగరాల ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల క్రీడల నిర్వహణ బాధ్యతలను ఆయన చేపడుతారు.

బస్తీ దవాఖాన నిర్మించాలి

చిక్కడపల్లి,ఆగస్టు17 : గాంధీనగర్ డివిజన్ శాంతి యువజన సంఘం బస్తీలో ఉన్న 40 గజాల స్థలంలో బస్తీ దవాఖానను నిర్మించాలని స్థానికులు కోరారు. ఖాళీ స్థలంలో రోడ్డు వేయాలని జీహెచ్ ఎంసీ అధికారులు ప్రణాళికలు చేస్తున్నారు. శనివారం గాంధీనగర్ ఏఈ అబ్దుల్ సలామ్ పరిశీలించడానికి రావడంతో స్థానికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బస్తీ సంఘం నాయకులు న్యాయవాది ఈద సాయి,పెంటయ్య, రాజు యాదవ్, ఎండీ షాబుద్దీన్ మాట్లాడుతూ బస్తీ దవాఖాన నిర్మించాలని చాలా రోజుల నుంచి జీహెచ్ఎంసీ అధికారులను కోరుతున్నామన్నారు.

అడిషనల్ డీసీపీ నర్సయ్యకు సన్మానం

అంబర్‌పేట, ఆగస్టు 17: ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నర్సయ్యను బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకటరెడ్డి, నాయకులు వెంకటరమణరాజు, మహేశ్‌యాదవ్, సంజీవ్‌చౌదరి తదితరులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

హిందువుల రక్షణకు చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న హిందూ సంస్థల ప్రతినిధులు

చిక్కడపల్లి,ఆగస్టు17 బంగ్లాదేశ్‌లో హిందూ దేవాలయాల రక్షణ కోసం భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు కోరారు. విశ్వహిందూ పరిషత్, హిందూ జన జాగృతి, హిందూ సంఘటన్ ఏక్తా మంచ్, గ్లోబల్ హిందూ హ్యూమన్ రైట్స్ కలెక్టివ్, భారత సనాతన సంఘ్, రాష్ట్రయ శివాజీ సేన తదితర సంస్థల ఆధ్వర్యంలో బంగ్లాదేశ్‌లో హిందువులు రక్షణకు చర్యలు తీసుకోవాలని శనివారం సాయంత్రం ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, అగస్టు 17: ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆదుకుంటుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలసి 77 మంది బాధితులకు సీఎం రిలీఫ్ నుంచి మంజూరైన రూ.17 లక్షల 30 వేల విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై దవాఖానల్లో చికిత్స పొందుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన దాదాపు ఐదున్నరేండ్ల కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి కొన్ని కోట్లాది రూపాయలు బాధితులకు అందజేశామని తెలిపారు.

ఎల్వోసీ అందజేత

ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడానికి కృషి చేస్తున్నామని నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. నాంపల్లి నియోజకవర్గానికి చెందిన ఇద్దరికీ సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 4 లక్షల రిలీఫ్ ఫండ్ చెక్కుకు సంబంధించిన ఎల్వోసీని ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ దారుస్సలాంలో అందించారు.

-మెహిదీపట్నం ఆగస్టు 17 :

మట్టికుప్పల తొలగింపు

సత్యానగర్‌లో మట్టికుప్పలను తొలగింపజేస్తున్న కార్పొరేటర్ అమృత

అంబర్‌పేట, ఆగస్టు 17: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నల్లకుంటలోని సత్యానగర్‌లో మట్టిదిబ్బలు పేరుకుపోయాయి. దీంతో బస్తీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ అమృత జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందిని పిలిపించి శనివారం పేరుకుపోయిన మట్టికుప్పలను తొలగింపజేశారు.

సీవరేజీ లైన్ పనులు ప్రారంభం

నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్ సయ్యద్ అలీ గూడలో సీవరేజీలైన్ నిర్మాణ పనులను జలమండలి అధికారులు శనివారం ప్రారంభించారు. ఈ పనులను నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ ఆదేశాలతో ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి ఎండీ.మూసా పర్యవేక్షించారు.

-మెహిదీపట్నం ఆగస్టు 17

విద్యార్థులు పరిశోధన రంగంలో రాణించాలి

విద్యార్థులు పరిశోధన రంగంలో రాణించాలని అంబేద్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ రిషికాంత్ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పీజీ సైన్స్ విద్యార్థుల ఫేర్‌వెల్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రిషికాంత్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. -చిక్కడపల్లి,ఆగస్టు17

నూతన నియామకం

కార్వాన్, ఆగస్టు17: కార్వాన్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా గంజి రఘునాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్వాన్‌లోని మార్కండేయ భవన్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కార్వాన్ పద్మశాలి సంఘం ప్రతినిధులు గంజి రఘునాథ్‌ను యువజన సంఘం అధ్యక్షుడిగా ప్రకటిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రధాన కార్యదర్శిగా ఉత్తరపల్లి దయానంద్, ఉపాధ్యక్షుడిగా జెల్దా జితేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గంజి రఘునాథ్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి యువజన సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న పద్మశాలి సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి సంఘం అభ్యక్షుడిగా తనవంతు బాధ్యత నెరవేరుస్తూ సంఘం అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు.

స్వామి వారి శోభాయాత్ర

శ్రావణ మాసం సందర్భంగా బేగంబజార్ శివాలయం నుంచి శోభాయాత్ర నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆనంద్‌కుమార్ గౌడ్ పాల్గొనగా బేగంబజార్ ఛత్రి చౌరస్తా నుంచి ప్రారంభమైన యాత్ర మచ్చి మార్కెట్, స్వస్తిక్ మిర్చి మీదుగా తిరిగి బేగంబజార్ వరకు ఈ శోభాయాత్ర జరిగింది. - అబిడ్స్, ఆగస్టు 17

ఘనంగా పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత ఎంఎన్ శ్రీనివాస రావు,తదితరులు

ముషీరాబాద్, ఆగస్టు 17: అడిక్‌మెట్ డివిజన్ గణేశ్ నగర్‌లోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం ఏడో వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి హరిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ గ్రేటర్ నేత ఎంఎన్ శ్రీనివాసరావులు వేరు వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిచారు.

బస్తీ సమస్యలు పరిష్కరిస్తా

మాట్లాడుతున్న కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

చిక్కడపల్లి,ఆగస్టు17 : బస్తీ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ తెలిపారు. గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్ బస్తీలో శనివారం కార్పొరేటర్ జీహెచ్ఎంసీ ఏఈ అబ్దుల్ సలామ్, ఇరిగేషన్ ఈఏ శ్యామ్ సుందర్, వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణమోహన్, హార్టికల్చర్ సర్కిల్ మేనేజర్ భాస్కర్ తదితరులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అరుంధతి నగర్ బస్తీలో నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణం వద్ద వరదనీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, శ్రీకాంత్, నర్సింగ్ రావు, ఉమేశ్, సాయికుమార్ పాల్గొన్నారు.

ఆలయ ఆదాయం ఫిక్స్‌డ్ డిపాజిట్

గోల్కొండ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయం బోనాల ఆదాయం రూ. 10 లక్షలు శనివారం లంగర్‌హౌస్‌లోని యూనియన్ బ్యాంకులోని ఆలయం ఖాతాలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఐదు సంవత్సరాల కాలానికి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం జరిగిందని ఆలయ ఈవో శ్రీనివాస రాజు తెలిపారు. బోనాల ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్ కుమార్, కులవృత్తుల సంఘం అధ్యక్షుడు తంగడ్‌పల్లి శివశంకర్, సలహాదారు సాయి బాబాచారి, నర్సింగ్‌రావు, నాయకులు నాగేశ్వర్, కార్తీక్, సుధీర్, మహేశ్, ఈశ్వర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

-మెహిదీపట్నం, ఆగస్టు 17

నిందితులను కఠినంగా శిక్షించాలి

అంబర్‌పేట, ఆగస్టు 17: కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచార ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా వైద్యుల ఆందోళన కొనసాగుతుంది.నల్లకుంటలోని ఫీవర్ దవాఖాన వైద్యులు, సిబ్బంది శనివారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డా.జయలక్ష్మి, డీసీహెచ్ ఆర్ఎంవో డా.జయ, సీఏఎస్ అతుల్లాఖాన్, మ్యాట్రీన్ విజయ, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

● అబిడ్స్: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీకి వ్యతిరేకంగా గౌలిగూడ చమాన్‌లో నిరసన తెలిపి ఆమె ఫ్లెక్సీని దహనం చేశారు. జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్, రవికాంత్, రామకృష్ణ, నర్సింగ్, రమాకాంత్ పాల్గొన్నారు.

● మెహిదీపట్నం: కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ కోట సమీపంలో ఉన్న గోల్కొండ ఏరియా ఆస్పత్రి డాక్టర్లు,వైద్య సిబ్బంది గోల్కొండ కోట ముందు ధర్నా నిర్వహించారు.

సరోజినిదేవి కంటి ఆస్పత్రి డాక్టర్లు, వైద్యవిద్యార్థులు,సిబ్బంది ధర్నా నిర్వహించారు.

● సుల్తాన్‌బజార్: కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కళాశాలలో పీజీ విద్యార్థినిపై దారుణాన్ని నిరసిస్తూ టీజీడీఏ డాక్టర్ రమేశ్ ఆధ్వర్యంలో ఓఎంసీ నుండి,కోఠి ఈఎన్‌టీ దవాఖాన నుంచి,ఉస్మానియా దంత కళాశాల వైద్య విద్యార్థులు వేర్వేరుగా ర్యాలీని నిర్వహించారు.

● కాచిగూడ: కాచిగూడలోని సాయికృష్ణ న్యూరో ఆస్పత్రి వైద్యులు అత్యవసర సేవలు మినహా,అన్ని ఆరోగ్య సేవలను ఒక్కరోజు నిలిపివేసినట్లు సాయి కృష్ణ న్యూరో దవాఖాన మేనేజింగ్ డైరెక్టర్ రాంరెడ్డి తెలిపారు. వైద్య ప్రముఖులు డాక్టర్ చంద్రకాంత్ తపస్వి, డాక్టర్ శ్రీధర్,డాక్టర్ శ్రీధర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

● చిక్కడపల్లి: బెంగల్ రాష్ట్రంలో జరిగిన అమానుష ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహిళలకు మరింత రక్షణ కలిపిస్తూ కఠినమైన చట్టాలు తీసుకురావాలి ఆయన పేర్కొన్నారు. బెంగాల్ రాష్ట్రంలో జరిగిన అమానుష దాడిని ఖండిస్తూ దేశ వ్యాపప్తంగా డాక్టర్లు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శనివారం బెంగాల్ రాష్ట్రంలో జరిగిన అమానుష దాడిని ఖండిస్తూ ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.

● రవీంద్రభారతి: పశ్చిమ బెంగాల్ కలకత్తాలో యువ వైద్యురాలిపైని అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం పలు ఆసుపత్రుల ఎదుట వైద్యులు, సిబ్బంది నిరసన తెలిపారు.ఓమ్నీ ఆసుపత్రి వైద్యులతో పాటు సిబ్బంది పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. మృతి చెందిన వైద్యురాలి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వత్తుల ప్రదర్శన నిర్వహించారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఫీవర్ దవాఖాన వైద్యులు, సిబ్బంది

పశ్చిమ బెంగాల్ సీఎం ఫ్లెక్సీ దహనం చేస్తున్న దృశ్యం

సాయికృష్ణ న్యూరో ఆస్పత్రిలో నిరసన తెలుపుతున్న వైద్యులు

నిరసన తెలుపుతున్న గోల్కొండ ఏరియా ఆస్పత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది

ర్యాలీ నిర్వహిస్తున్న కోఠి ఈఎన్‌టీ దవాఖాన వైద్యులు,సిబ్బంది

ధర్నాలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

ఓమ్నీ ఆసుపత్రి ఎదుట ధర్నా చేస్తున్న వైద్యులు, సిబ్బంది

అవార్డులతో బాధ్యత పెరుగుతుంది..

అవార్డులు అందుకున్న వారితో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి, డా.మామిడి హరికృష్ణ

రవీంద్రభారతి,ఆగస్టు17: వివిధ రంగాలలో సేవలందించిన సామాజిక సేవకులకు అవార్డులు ఇవ్వడం వల్ల వారిలో మరింత బాధ్యత పెరిగి సమాజ సేవలో ముందు వరుసలో ఉంటారని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ , తెలంగాణ వాయిస్ స్టూడియో రీ-రికార్డింగ్, డబ్బింగ్ , సౌండ్ మిక్సింగ్ ఆధ్వర్యంలో శనివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో తెలంగాణ ఐకాన్ అవార్డు-2024 అవార్డుల బహూకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, తెలంగాణ వాయిస్ స్టూడియో రీ-కార్డింగ్, డబ్బింగ్, సౌండ్ మిక్సింగ్ వ్యవస్థాపకుడు రమేశ్ కిషన్‌గౌడ్‌లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి వివిధ రంగాలలో సేవలందిస్తున్న వైద్యులు, కళాకారులు, సామాజిక సేవకులకు తెలంగాణ ఐకాన్ అవార్డులను బహుకరించారు.

బహుజన రాజ్యమే లక్ష్యంగా ముందుకు సాగాలి

చిక్కడపల్లి,ఆగస్టు17 బహుజన వీరుడు సర్దార్ పాపన్నను స్ఫూర్తిగా తీసుకుని బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని పలువురు వక్తలు అన్నారు. నూతన గౌడ సంఘం అధ్యక్షుడు ఉడుతల బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ పాపన్న సినిమా హీరో పంజాల జైహింద్ గౌడ్, బీజేపీ ఓబీసీ నాయకులు ఆనంద్ గౌడ్, న్యాయవాది ముద్దగౌని రామోహన్ గౌడ్ హాజరై మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాకనుణంగా బహుజనులు రాజ్యాధికారం లక్ష్యంగా కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ గౌడ్, అంజి గౌడ్, నర్సింగ్ గౌడ్, జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బాలకృష్ణ గౌడ్

కళలపై చిన్నారులను ప్రోత్సహించాలి

చిన్నారులను సంగీతం, నృత్యంపై ఆసక్తిని పెంచి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడు డాక్టర్ రంగరాజన్ గురువులకు సూచించారు. సరస్వతి సంగీత నృత్యశిక్షణాలయం 22వ వార్షికోత్సవం భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం ఆద్యంతం సంగీత ప్రియుల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత దరూరి రాఘవా చారి (హైదరాబాద్ బ్రదర్స్)ను ఆత్మీయంగా సత్కరించారు.

-తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 17:

సమస్యలు పరిష్కరించండి

అబిడ్స్, ఆగస్టు 17: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జీహెచ్ఎంసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ నూతన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను కోరారు. నూతనంగా ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన కోదండరాంను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిల్ షరీఫ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 4 డీఏల విడుదల, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ ప్రకటన ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీహెచ్ఎంసీ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డుల సదుపాయాన్ని విస్తరించడం, జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరి సేవలను క్రమబద్ధీకరించాలని కోరారు. కోదండరాంకు గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా నామినేట్ చేయడం జరిగిందని తెలిపారు.

సైఫాబాద్ సైన్స్ కళాశాలలో తీజ్ ఉత్సవాలు

మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో తీజ్ ఉత్సవాలను ఘ నంగా నిర్వహించారు. శ్రావణ మాసా న్ని పురస్కరించుకొని బంజారా విద్యార్థినులు ఎంతో సంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో గోధుమలను తొమ్మిది రోజుల పాటు పూజించడం తో ఏర్పడిన గోధుమ మొక్కల ను నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు గోధు మ మొక్కలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో మోహన్‌బాబు,బాలకోఠి ,అన్వేశ్,రాఖేశ్‌తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

-సుల్తాన్‌బజార్,ఆగస్టు 17:

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

కార్వాన్, ఆగస్ట్17: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కార్వాన్‌లోని కుల్సుంపురా ప్రభుత్వ పాఠశాలను ఆయన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్,కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీఈఓ రోహిణి, కార్పొరేటర్ స్వామి యాదవ్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో కొన్నేళ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయిన భవనాన్ని పరిశీలించడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సంర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని ఈ క్రమంలో కుల్సుంపురా పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణం పూర్తి చేయడంతో పాటు విద్యార్థులకు కావాల్సిన మరుగుదొడ్లు, క్లాస్ రూంల ఏర్పాటు, ఫర్నిచర్ వంటి సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్వాన్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హజ్రీ, కూరాకుల క్రిష్ణ, చంటిబాబు, జీవన్ సింగ్, అరుణ్, మఖ్బూల్, వేణు గౌడ్, బాలాజీ, పవన్ సింగ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్